# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/57/2023**

## రాష్ట్ర రైతాంగానికి

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 19.07.2023 (బుధవారం) నుండి 23.07.2023 (ఆదివారం) వరకు**

గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)

భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 27 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ వర్షాలు మరియు చాలా చోట్ల తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 26 నుండి 33 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 20 నుండి 26 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**హెచ్చరిక**

రాబోవు మూడు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి.

## వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాబోవు మూడు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పొలంలో నుండి మురుగు నీటిని తీసివేయడానికి కాలువలు చేసుకోవాలి.
- రాబోవు మూడు రోజులలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున పంట పొలాల్లో మందులను పిచికారి చేయడం వాయిదా వేయాలి.
- భారీ వర్షాలు కురిసిన ప్రాంతాలలో వర్షాధార పంటపొలాల నుండి మురుగు నీటిని తీసివేయాలి.

వరి

- జులై మాసం తెలంగాణ సోన (RNR 15048) వరి రకంతో నారుమడి పోయుటకు అనుకూలం.
- వరి నాట్లు వేసుకునే వారం రోజుల ముందు గుంట నారుమడికి 400 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను ఇసుకలో కలిపి చల్లి నట్లయితే ప్రధాన పొలంలో పంటను 15-20 రోజుల వరకు కొన్ని రకాల పురుగుల నుండి కాపాడుకోవచ్చును.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో రాష్ట్రంలో అక్కడక్కడ వరి పంటలో కాండం తొలిచే పురుగు గమనించడమైనది. నివారణకు, 10 కిలోల కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు లేదా 4 కిలోల క్లోరాంట్రనిలిప్రోల్ 0.4జి గుళికలను నాటిన 15 రోజుల తరువాత వేసుకోవాలి.

- వరి సాగు చేసే రైతులు వరిగట్లను శుభ్రంగా ఉంచుకోవాలి లేనట్లయితే గట్లమీద ఉండే కలుపు మొక్కలపైన కాండం తొలుచు పురుగు మరియు అగ్గి తెగులు నివసించి వరి పంటను ఆశించును.

**ప్రత్తి**

- ప్రత్తి పంటను జులై 20వ తేదీ వరకు విత్తుటకు అనుకూల సమయం.
- ప్రత్తి వర్షాదార పంట కావున, రైతులు వారికి అనుకూలమైన బిటి రకాలను బోదెలు మరియు కాలువల పద్ధతిలో విత్తుకోవాలి.
- ఈ పద్ధతిలో విత్తడం ద్వారా భూమిలో ఎకువ తేమ నిలువ ఉండి పంట నీటి యద్దడిని తట్టుకుంటుంది.
- ఎక్కువ వర్షాలు పడినప్పుడు కూడా కాలువల ద్వారా నీటిని తీసివేయుటకు అనుకూలం.
- ప్రత్తిలో అక్కడక్కడ రసం పీల్చే పురుగులు గమనించడమైనది. ముందు జాగ్రత్తగా కాండానికి మందు పూసే పద్ధతిలో మోనోక్రోటోఫాస్ + నీరు (1:4 నిష్పత్తి) మిశ్రమ ద్రావణాన్ని 30 మరియు 45 రోజుల పంట దశలో కాండం మీద పూయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి తక్కువగా ఉన్నప్పుడు 5 మి.లీ. వేపనూనె లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- ప్రత్తిలో రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 2.0 మి.లీ. ఫిప్రోనిల్ లేదా 0.2 గ్రా. ఎసిటామిప్రిడ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు మొదటి దఫా పైపాటు ఎరువులను (నత్రజని మరియు పోటాషియం) విత్తిన 20 రోజుల తరువాత వేసుకోవాలి.

**మొక్కజొన్న**

- నీటి వసతి గల ప్రాంతాలలో స్వల్పకాలిక మొక్కజొన్న రకాలను (<90రోజులు) జులై 31వ తేదీ వరకు విత్తుకొనుటకు అనుకూల సమయం.
- మొక్కజొన్న మొదటి 25 రోజుల వయస్సులో ఎక్కువ నీటిని మరియు పూత దశలో నీటి ఎద్దడిని తట్టుకోలేదు కాబట్టి పంటను బోదెలు మరియు కాలువల పద్ధతిలో సాగు చేసుకోవలెను.
- మొక్కజొన్నలో అక్కడక్కడ కత్తెర పురుగు గమనించడమైనది. నివారణకు 0.4 మి.లీ. క్లోరంట్రానిలిప్రోల్ లేదా 0.5 మి.లీ. స్పైనటోరం మందును లీటరు నీటికి కలిపి ఆకు సుడుల లోపల తడిచేలా పిచికారి చేయాలి.

- కావున రైతులు పంటను విత్తిన 15రోజుల వ్యవధిలో కత్తెర పురుగు నివారణ చెర్యలు చేపట్టాలి.

**కంది**

- స్వల్పకాలిక కంది రకాలను జులై 31వ తేదీ వరకు విత్తుకొనుటకు అనుకూల సమయం.
- కందిని ఎకపంటగా లేదా ప్రత్తి, మొక్కజొన్న, జొన్న, సోయాచిక్కుడు, పెసలు మరియు మినుములతో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు.

**కూరగాయపంటలు**

- కూరగాయ పంటలలో రసంపీల్చే పురుగులు గమనించినట్లయితే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- టమాటలో పొగాకు లద్దెపురుగు, శనగ పచ్చ పురుగు మరియు సూది పురుగుల ఉద్ధృతిని గమనించడానికి ఎకరాకు 10 చొప్పున లింగాకర్షకబుట్టలు అమర్చుకోవాలి.
- ముందు నివారణ చర్యాలలో భాగంగా అజాడిరక్టిన్ (వేపనూనె) 10000 పి.పి.ఎం 2-3 మి.లీ. మందును లీటరు నీటికి కలిపి 10 రోజులకు ఒకసారి పిచికారి చేయాలి.
- ఈ పురుగుల ఉద్ధృతి ఎక్కువగా ఉన్నప్పుడు 1.5 మి.లీ. నోవాల్యూరాన్ లేదా 0.4 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ లేదా 0.25 మి.లీ. ఫ్లూబెండమైడ్ లేదా 0.3 మి.లీ. క్లోరాంట్రానిలిప్రోల్ మందును లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**మామిడి**

- రైతులు కోత అనంతరం 25-30 రోజుల తరువాత ఎండు కొమ్మలను మరియు అడ్డంగా పెరిగిన కొమ్మలను కత్తిరించినట్లయితే గాలి మరియు వెలుతురు మొక్కకు బాగా లబిస్తుంది.
- తోటలో రాలిపోయిన, కుళ్ళిపోయిన, తెగుళ్ళు ఆశించిన కాయలతో పాటు ఎండుఆకులను మరియు కొమ్మలను సేకరించి తోటలకు దూరంగా కాల్చివేయాలి.
- కత్తిరింపులు తరువాత మామిడి తోటలో తగిన మోతాదులో పశువుల ఎరువులతో పాటు రసాయనిక ఎరువులను భూమిలో తేమ ఉన్నప్పుడు మొక్కలకు అందించాలి.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి

---

ప్రకటన: ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి, వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం, వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్ ఫోన్. నెం. 9989625231